

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

06 జులై 2025 పేజీలు : 08


## రొట్టెల పండుగకు
# సర్వం సిద్ధం

ఏర్పాట్లును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ, జేసీ, మున్సిపల్ కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

మతసామరస్యానికి ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు సర్వం సిద్ధమైంది. కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. భక్తజన కోర్కెల తరంగాలతో స్వర్ణాల చెరువు సరికొత్త శోభను సంతరించుకుంది. నేటి నుంచి ఈనెల 10 వరకు 5 రోజులపాటు అంగరంగ వైభవంగా పండుగను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశ విదేశాల నుంచి భక్తజనం తరలి రావడంతో దర్గా ప్రాంగణం భక్తులతో కళకళలాడుతుంది. ఈనెల 6వ తేదీ సంధల్ మాల్, 7న గంధ మహోత్సవం, 8న రొట్టెల పండుగ, 9న

మిగతా 2







- నేటి నుంచి ఐదు రోజులపాటు రొట్టెల పండుగ
- కోర్కెల రొట్టెల కోసం దేశ విదేశాల నుంచి కదిలి వస్తున్న భక్తజనం
- భక్తులతో కళకళలాడుతున్న దర్గా ప్రాంగణం
- 7న గంధ మహోత్సవం
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం
- భక్తులకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు
- విరివిగా మరుగుదొడ్లు ఏర్పాటు
- 5 వేలకు పైగా సిబ్బందితో పరిశుభ్రతకు పెద్దపీట
- 7 జోన్లుగా దర్గా ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు
- 1600 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- స్వర్ణాల చెరువులో గజ ఈతగాళ్లు, బోట్లతో గస్తీ
- 70 సీసీ కెమెరాలతో నిరంతరం నిఘా
- 24 పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు


## ఏర్పాట్లును పరిశీలించిన ఐజీ

నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠి ఐపీఎస్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదివారం నుంచి ఐదు రోజులపాటు జరిగే బారాషహిద్ దర్గా రొట్టెల పండుగకు చేసిన ఏర్పాట్లను ఐజీకి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ఐజీ ట్రాఫిక్ డైవర్షన్, మెయిన్ దర్గా, ఘాట్ ఏరియా, ఎంట్రీ, ఎగ్జిట్, క్యూలైన్, కంట్రోల్ రూమ్, అవుట్ పోస్టులను స్వయంగా పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. అదే విధంగా కంట్రోల్ రూమ్ పనితీరును, దర్గా -మిగతా 2లో



## దశాబ్దాల కల
### నెరవేర్చిన ఎమ్మెల్యే కావ్య



- 238 ఎకరాల భూమి పట్టాలను 238 కుటుంబాలకు అందజేత
- మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం మాది
- 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే కావ్య

5 లో

## సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్

బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విధులు కేటాయించిన సిబ్బంది అందరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు.

2 లో



## టెక్నాలజీ తెలిసిన మంచి మనిషి మంత్రి నారాయణ



వివరాలు 2లో

- నెల్లూరు మంత్రి క్యాంపు కార్యాలయంలో టిడిపి ప్రెసిడెంట్లు, క్లస్టర్ల, కో క్లస్టర్ల సమీక్ష సమావేశం
- మంత్రి నారాయణ పనితీరును కొనియాడిన టీడీపీ అబ్జర్వర్లు
- పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ

## చెప్పింది చేస్తున్నాం..
## చేసిందే చెబుతున్నాం




వివరాలు 4లో

ఆత్మకూరులో సుపరిపాలన కార్యక్రమానికి విశేష స్పందన

రాష్ట్రంలో తమ కూటమి ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని, చేసింది.. చేయబోయేదే చెబుతున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# సర్వేపల్లిలో వైసీపీకి భారీ షాక్

- టీడీపీలో చేరిన సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మన్నెమాల సుధీర్ రెడ్డి
- 150 కుటుంబాలతో టీడీపీలో చేరిన సుధీర్‌రెడ్డికి ఆత్మీయ ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే సోమిరెడ్డి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో భారీ షాక్ ఎదురైంది. మనుబోలు మండలం గురువిందపూడికి చెందిన సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మన్నెమాల సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఆయనతోపాటు 150 కుటుంబాలను తెలుగుదేశం పార్టీలోకి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆహ్వానం పలికారు. పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో గురువిందపూడి సర్పంచ్ మన్నెమాల సమత, నాయకులు మన్నెమాల శ్రీహరిరెడ్డి, దినేష్ రెడ్డి, శశిరెడ్డి, శ్యామ్ రెడ్డి, సందీప్ రెడ్డి, చేవూరు హెూసూరయ్య, చేవూరు వంశీకృష్ణ, అంగిలక సుబ్బయ్య, మందల వేణు, రవి, చెంచయ్య, శీనయ్య, వెడిచర్ల మల్లికార్జున, గోను స్వామి, గుండుబోయిన మస్తానయ్య, దయాకర్, చిన్నబ్బయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. సుధీర్‌రెడ్డి చాలా సౌమ్యుడు, వివాదాలకు దూరంగా ఉంటూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తారన్నారు. 2014-19 మధ్య ఆయన వైసీపీలో ఉన్నప్పటికీ రైతులకు సంబంధించిన పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేశారన్నారు. 2019-24 మధ్య అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొందరు కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, ఇలాంటి పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదన్నారు. సర్వేపల్లి ప్రజానీకానికి నష్టం చేకూరే పని చేయనీయమని, అలాంటి ప్రయత్నం ఎవరైనా చేస్తే ఊరుకోమన్నారు. రైతులు, పేదలకు అన్యాయం జరిగినా సహించే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

# టెక్నాలజీ తెలిసిన మంచి మనిషి మంత్రి నారాయణ

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు సిటీ నియోజకవర్గ డివిజన్ల టీడీపీ ప్రెసిడెంట్లు, క్లస్టర్, కో క్లస్టర్‌లతో క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నారాయణ తెలుగుదేశం పార్టీ అబ్జార్వర్లుతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నాయకులకు కేటాయించిన పదవులను బాధ్యతగా భావించాలని సూచించారు. నిత్యం ప్రజలతో మమేకమై పార్టీని బలోపేతం చేయటంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఖాదీ గ్రామీణ పరిశ్రమల కార్పొరేషన్ చైర్మన్, నెల్లూరు సిటీ అబ్జార్వర్ కేకే చౌదరి మాట్లాడుతూ.. రాజకీయాల్లో జవాబుదారీతనం చాలా ముఖ్యమైందన్నారు. నెల్లూరు సిటీలో నారాయణ.. దాన్ని తూచా తప్పక అమలు చేస్తున్నారని తెలిపారు. కష్టపడ్డవారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉండాలన్నారు. డివిజన్లో పరిధిలోని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సూచించారు. సుపరిపాలన తొలిఅడుగు లక్ష్యాన్ని వందకు 100 శాతం పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మన్నెం శ్రీనివాసులు మాట్లాడుతూ.. మంత్రి నారాయణపై సీఎం చంద్రబాబుకు అపారమైన నమ్మకం ఉందన్నారు. టెక్నాలజీతో నారాయణ ముందుకెళ్తున్నారన్నారు. ఆయనతో కలిసి పని చేసిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. తదనంతరం రాష్ట్ర కార్యదర్శి ఇడమాడకల కుమార్ మాట్లాడుతూ.. అమరావతి రూపశిల్పి మంత్రి నారాయణ అని కొనియాడారు. నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన మంచి వ్యక్తి మంత్రి అన్నారు. రాజకీయాల్లో మంత్రి నారాయణను చూసి నేర్చుకోవాల్సింది చాలా ఉందన్నారు.

## రొట్టెల పండగ ఏర్పాట్లను పరిశీలించిన ఐజీ

(మొదటి పేజీ తరువాయి)

పరిసరాలలో డ్రోన్లు, సీసీ కెమెరాలు పరిశీలించి, 24 గంటలు అప్రమత్తంగా పనిచేసే లా కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ ఉండాలని తెలియజేశారు. దర్గా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లలో ఉండే రద్దీ తగ్గట్లుగా అన్ని జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని, కంటిన్జెంట్స్ ప్లాన్, క్యూఆర్టి టీంలు, రిజర్వ్ ఫోర్సు అన్నివేళలా అనుకోని సంఘటనలు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. బోటింగ్ పాయింట్లలో కెపాసిటీ మించి, లైఫ్ జాకెట్లు లేకుండా యాత్రికులు బోర్డ్ షికారు చేయనీకూడదని, అందరూ మాన్ పాక్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టంను విరివిగా ఉపయోగించి కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలని ఐజీ ఈ సందర్భంగా ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, అడిషనల్ ఎస్పీ సీహెచ్ సౌజన్య, టౌన్ డీఎస్పీ సింధుప్రియా, సీఐలు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విధులు కేటాయించిన సిబ్బంది అందరూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. శనివారం సాయంత్రం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో రొట్టెల పండుగ ఏర్పాట్లను కలెక్టర్ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్ నందన్ పరిశీలించారు. దర్గా ప్రాంగణంలోని పోలీస్ కంట్రోల్ రూమ్, స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 6 నుంచి ఐదు రోజులపాటు జరిగే ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. రొట్టెల పండుగలో పాల్గొనే అధికారులు, సిబ్బందికి విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశామని, వీరంతా రేపటి నుంచి విధులకు హాజరవుతారని కలెక్టర్ చెప్పారు. సిబ్బంది అందరూ తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధులను ఎటువంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల హెచ్ఓడిలు నిరంతరం అందుబాటులో ఉంటూ ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. ప్రధానంగా విద్యుత్ శాఖ, అగ్నిమాకు శాఖ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, రెండు గంటలకు ఒకసారి దర్గా ప్రాంగణంలోని అన్ని దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి విద్యుత్,అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దర్గాకు వచ్చిన భక్తులందరూ సంతృప్తిగా దర్శనం చేసుకుని ప్రశాంతంగా తిరిగి వెళ్లడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో డీఎస్పీ సింధు ప్రియ, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు సర్వం సిద్ధం





(మొదటి పేజీ తరువాయి)

తహలీల్ ఫాతేహ, 10న ముగింపు వేడుకలతో రొట్టెల పండగ ముగియనుంది. రొట్టెల పండుగకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పా ట్లు పూర్తి చేసింది. ఎస్పీ కృష్ణతేజ, జాయింట్ కలెక్టర్ కార్తీక్, మున్సిపల్ కార్పొరేషన్ నందన్ నిరంతరం ఏర్పాట్లు పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు ఇస్తున్నారు.

### పారిశుధ్యానికే అగ్ర తాంబూలం : మున్సిపల్ శాఖ

రొట్టెల పండుగలో అత్యంత కీలకమైన పారిశుధ్యానికి పెద్ద పీట వేస్తూ.. దాదాపు 5 వేల మంది సిబ్బందిని మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా కేటాయించారు. దర్గా పరిసర ప్రాంతాల్లో ఎలాంటి చెత్త కాగితం కనపడకుండా వెంట వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే భక్తులకు స్వచ్ఛమైన మంచినీరు అందించేందుకు దర్గా ప్రాంతంలో, పార్కింగ్ ప్రదేశాల్లో 26 మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రతి పార్కింగ్ ప్రదేశంలో మొబైల్ టాయిలెట్ సౌకర్యం కల్పించారు.

### భక్తుల భద్రతే మాకు ముఖ్యం : పోలీస్ శాఖ

లక్షలాది భక్తులు విచ్చేసే రొట్టెల పండుగలో భద్రతకు ప్రాధాన్యతనిచ్చి పోలీస్ శాఖ జిల్లా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసింది. పక్క జిల్లాల నుంచి సిబ్బందిని డిప్యూట్ చేసుకొని, సీసీ, డ్రోన్ కెమెరాల డేగ కళ్ళతో అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే నెల్లూరు నగరానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. 1600 పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించారు. దర్గా ప్రాంగణం, 24 పార్కింగ్ ప్రదేశాల్లో 70 సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షించేలా ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి దర్గా ప్రాంతమంతా పోలీస్ కనుసన్నల్లో ఉండే ఏర్పాటు చేశారు.

### నిరంతర విద్యుత్ ఇస్తాం.. ఎర్త్ మాత్రం తప్పనిసరి : విద్యుత్ శాఖ

బారాషహీద్ దర్గా పరిసర ప్రాంతాలు దేదీప్యమానంగా వెలుగొందేందుకు నిరంతర విద్యుత్తును అందిస్తామని, ఇందుకుగాను 12 ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామని ఎస్ఈ విజయన్ తెలిపారు. 25 మంది సిబ్బందితో షిఫ్టుల వారీగా నిరంతరం అప్రమత్తంగా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు. అయితే దర్గా ప్రాంతంలో ఏర్పాటు చేసిన షాపుల వారు తప్పనిసరిగా విద్యుత్ ఎర్త్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

### స్వర్ణాల సేవకు మత్స్య శాఖ సిద్ధం :

భక్తులు పుణ్య స్నానమాచరించే స్వర్ణాల చెరువులో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా మత్స్యశాఖ అన్ని చర్యలు తీసుకుంది. దాదాపు 30 మంది సిబ్బంది, షిఫ్ట్‌కు 15 మంది చొప్పున గజ ఈతగాళ్ళతో 3 షిఫ్టుల్లో మొత్తం 45 మందిని నియమించారు. అదేవిధంగా 3 మరబోట్లతో చెరువులోని నీటిని ఎప్పటికప్పుడు సైకిలింగ్ చేసేందుకు సిద్ధంగా ఉంచారు.

### అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ :

జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దర్గా ప్రాంగణంలో ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్రకాశం, బాపట్ల, పల్నాడు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాల నుంచి 132 మంది అగ్నిమాపక సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. నాలుగు అగ్నిమాపక యంత్రాలు, రెండు రెస్క్యూ బోటులు, ఒక మిస్ట్ బుల్లెట్, 30 మంది ప్రత్యేక టీమ్‌తో 40 మంటలను ఆర్పే మిషన్లను ఏర్పాటు చేశారు. ఘాట్ వద్ద ఎప్పటికప్పుడు నీటిని శుభ్రపరిచేందుకు 10 క్లీనింగ్ పంప్స్‌ను ఏర్పాటు చేశారు.

### వైద్య సాయమంతా ఉచితం.. వైద్య ఆరోగ్య శాఖ

జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో రొట్టెల పండుగకు విచ్చేసే భక్తులకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ విభాగం నుండి 2 మెడికల్ క్యాంపులు, ప్రవేటు నుండి 7 మెడికల్ క్యాంపులు మొత్తం 9 మెడికల్ క్యాంపులు, 3 అంబులెన్సులను సిద్ధం చేశారు. ఇందులో సాధారణ డాక్టర్లతో పాటు అత్యవసర సేవలు అందించేందుకు సూపర్ స్పెషలిటి డాక్టర్ల 24 గంటలూ అందుబాటులో ఉంటారు.

### విస్తృత ప్రచారానికి సమాచార శాఖ సిద్ధం :

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి శివశంకరరావు ఆధ్వర్యంలో రొట్టెల పండుగ విశేషాలను ఫోటోలు, వీడియోలు, వార్త కథనాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందించేందుకు పీఆర్ టీములు సిద్ధమయ్యాయి. అదేవిధంగా దర్గా ప్రాంతం, ఇతర పార్కింగ్ ప్రదేశాల్లో పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేసి భక్తులకు వివిధ రకాల సమాచారాన్ని అందించేందుకు ఏర్పాటు చేశారు. మీడియా ప్రతినిధులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్ల కోసం ప్రత్యేకంగా మీడియా పాయింట్‌ను ఏర్పాటు చేశారు.

# సబ్ కోర్ట్ ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శనివారం సబ్ కోర్ట్ ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి ఏ.గీతవాణి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కోర్టులో పెండింగ్ ఉన్న కేసులు ఖర్చు కాలయాపన లేని అంతిమ తీర్పును ఇరు పార్టీల వారు సమన్యాయం పొందవచ్చునని వారు తెలిపారు. లోక్ అదాలత్ సీనియర్ సివిల్ జడ్జి గీతావాణి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఈ.సుధాకర్ మరియు స్పెషల్ మెజిస్ట్రేట్ పీ.పరశురాం న్యాయమూర్తులు కలిసి 199 సివిల్ మరియు క్రిమినల్ కేసులను, చెక్ బౌన్స్ కేసులు పరిష్కారం అయ్యాయని వారు తెలిపారు. అలాగే సుమారు 44,38,605 రూపాయల నగదును పరిష్కరించడం జరిగిందని, అలాగే బ్యాంకు కేసులు పిఎల్‌సి ద్వారా సుమారు రూ.14లక్షలు




రూపాయలు రికవరీ చేశామని ఎం.గీతావాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ మృదుల కావలి న్యాయవాద సంఘం ప్రెసిడెంట్ కే.చక్రపాణి, బెంచ్‌మెంబర్లు ఐ,సాయిప్రసాద్, జె.శ్రీదేవి, కె.రాములను నియమించారు. ఈ లోకదాల్‌లో న్యాయవాదులు కెనడీ, శివప్రసాద్‌రెడ్డి, జగన్మోహన్ కలీమ్ రోజ్దార్, జి.రాజేంద్రప్రసాద్, మల్లికార్జున, ప్రసన్నకుమార్, రాఘవరావు, అరుణ, సూర్య, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, లోక అదాలత్ మెంబర్ మాలకొండ రెడ్డి, పోలీసులు, కోర్టు సిబ్బంది, వివిధ బ్యాంకు వారు కక్ష దారులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయానికి వెయ్యి కేజీల బియ్యం వితరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని బీసీ కాలనీ సమీపంలో వెలసి ఉన్న సాయిబాబా ఆలయానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వీపీఆర్ ఫాం డేషన్ ద్వారా వెయ్యి కేజీల బియ్యాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నుంచి ప్రత్యేక వాహనంలో బియ్యాన్ని ఆలయానికి తరలించి టీడీపీ నాయకుల సమక్షంలో నిర్వాహకులకు అప్పగించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న మాట్లాడుతూ.. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఈనెల 9న ఉదయగిరి పట్టణానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్లు వచ్చారన్నారు. ఆ తరుణంలో ఆలయ నిర్వాహకులు ఈనెల 10న గురుపౌర్ణమి సందర్భంగా తమవంతు సహాయ సహకారాలు అందించాలని ఎంపీని కోరారు. దీంతో ఆయన వెయ్యి కేజీల బియ్యం వితరణ చేస్తానని హామీ ఇచ్చి వాటిని పంపారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఉప్పుటూరి పెదవెంకటయ్య, నాగయ్య, బొజ్జా చినసరసింహులు, రామ్మోహన్, ఆలయ నిర్వాహకులు రామకృష్ణారెడ్డి, రాజమ్మ, మల్లేశ్వరి, వాణి, నిరూప తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాలకు అందిస్తున్న వైద్యాన్ని వినియోగించుకోండి

## వైద్యాధికారిణి సిహెచ్ లక్ష్మి శైలజ

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలిలో నూతనంగా పశు వైద్య అధికారినిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ లక్ష్మీ శైలజ కావలి పట్టణంలోని, రూరల్ ప్రాంతాలైన జలదంకి, ఆర్సి పాలెం, సర్వేయిపాలెం మూగ జీవాలను పెంచుకుంటున్న వారికి ప్రభుత్వం ఒక మంచి అవకాశాన్ని అందిస్తుందని పశు వైద్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం వైద్యాధికారిణి మాట్లాడుతూ జంతువులలో వచ్చే వ్యాధి బ్రుసుల్ల పశువుల నుండి గాలి వలన ప్రజలకు రాకుండా వ్యాధి నిరోధక మందులను వేయడం జరిగిందని, అలాగే ఆదివారం ఉచితంగా పెంపుడు కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్‌ను ఉచితంగా అందిం చడం జరుగుతుందని, కావలి పట్టణ, చుట్టు పక్కల గ్రామాల ప్రాంతాల వారికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే గొర్రెలకు వస్తున్న నట్టల వ్యాధిని నివారణకు మందులు వేయబడునని వైద్యాధికారిణి సిహెచ్ లక్ష్మి శైలజ తెలిపారు. కావలి పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని పశువుల నుండి ప్రజలకు వ్యాధులు రాకుండా నివారించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



# నువ్వూరుపాడులో సుపరిపాలన కార్యక్రమం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంను శనివారం ఆత్మకూరు మండలం నువ్వూరుపాడులో నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ ధర్మదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. నువ్వూరుపాడు పంచాయతీ అశ్వినిపురం గ్రామంలోని బూత్ నంబర్ 118 పరిధిలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం మొదలు ప్రారంభించారు. ఈ కార్యకరమంలో ఆత్మకూరు మండల



యూనిట్ ఇన్‌చార్జ్ కొండ్రెడ్డి రమణారెడ్డి, అశ్వినిపురం గ్రామ 118 బుత్ కన్వినర్ షేక్ రియాజ్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలి, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజావలి, టీడీపీ నాయకులు విరపు రెడ్డి సుదర్శన్‌రెడ్డి, కుటుంబ సాధికార సారధి షేక్ ఖాసీంబాబా, పంచాయతీ నాయకులు తదితరులు ఉత్సాహంగా పాల్గొని సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలన యొక్క పనితీరు గురించి వివరించి ప్రజాభిప్రాయం సేకరించి నమోదు చేశారు.

# బట్టేపాడులో బోరు ఏర్పాటుకు భూమిపుజ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బట్టేపాడు ఎస్సీ కాలనీలో జడ్పీ నిధులతో మంచినీటి బోరును ఏర్పాటు చేశారు. ఈ బోరును శనివారం ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ తూమాటి శశిధర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టేపాడు గ్రామాభివృద్దిలో భాగంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో నీటి కొరతను తీర్చేందుకు మంచినీటి బోరున ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పంచాయతిలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకూరు చిన్న చెంచయ్య, ఆర్ డబ్ల్యూయస్ ఏఈ బివి సుదర్శన్, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు బోరు ఏర్పాటుపై మంత్రి ఆనంకు, ఎంపీటీసీ శశిధర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కంటేపల్లిలో ఇంటింటికి టీడీపీ ప్రచారం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గంలో 'సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం ప్రజల్లో చైతన్యం నింపుతోంది. శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి ఆదేశాల మేరకు కంటేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన ఏడాదిలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించారు. టీడీపీ పాలనలో చోటు చేసుకున్న ప్రగతి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలు ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆస్తోటి నాగరాజు, అట్ల మల్లిఖార్జున్, డబ్బుగుంట సుధాకర్, షేక్ రఫీ, మలపాటి సుబ్బయ్య, కూరపాటి ఏడుకొండలు, గంప సుబ్రహ్మణ్యం, కూని రత్నం, అట్ల కృష్ణయ్య, ఉప్పు అనిల్ తదితరులు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

# సీసీరోడ్లకు, గోకులంషెడ్లకు బిల్లుల విడుదల

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా ఉదయగిరి పంచాయతీరాజ్ సబ్ డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టిన సిమెంట్రోడ్లు, గోకులంషెడ్లకు ప్రభుత్వం బిల్లులు విడుదల చేసినట్లు పంచాయతీరాజ్ డీఈ సీహెచ్ మణికుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సీతారామపురం మండలానికి రూ.58 లక్షలు, ఉదయగిరి రూ.1.29 కోట్లు, దుత్తలూరు రూ.99 లక్షలు, వరికుంటపాడు రూ.92 లక్షలు, వింజమూరు రూ.47 లక్షలు, కలిగిరి రూ.1.50 కోట్లు, కొండాపురం రూ.84 లక్షలు, జలదంకి రూ.1.10 కోట్ల పెండింగ్ బిల్లులు గుత్తేదారుల ఖాతాల్లో జమైనట్లు ఆయన తెలిపారు.

# బాణసంచా పేలి యువకునికి తీవ్రగాయాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మొహర్రం వేడుకల్లో భాగంగా పెద్ద పీరు ఊరేగింపులో బాణసంచా చేతిలో పేలి ఓ యువకునికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకొంది. వివరాల మేరకు.. సినిమాహాలు వీధికి చెందిన ఫైరోజ్ అనే యువకుడు పెద్ద పీరు ఊరేగింపులో బాణసంచాను కాలుస్తూ ప్రమాదవశాత్తు చేతిలో పేలి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో అతని చేతివేళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. దీంతో అతన్ని వైద్యం కోసం స్థానిక వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నైకు తరలించారు.

# చెప్పింది చేస్తున్నాం.. చేసిందే చెబుతున్నాం..

## ఆత్మకూరులో సుపరిపాలన కార్యక్రమానికి విశేష స్పందన : మంత్రి ఆనం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో తమ కూటమి ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని, చేసింది. చేయబోయేదే చెబుతున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపాలిటీ 22వ వార్డు పరిధిలోని వీవర్స్ కాలనీలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొనగా విశేష స్పందన లభించింది. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మంత్రిని శాలువాలు, పుష్పగుచ్చాలతో సన్మానించి ఘనంగా స్వాగతించారు. మంత్రి రామనారాయణ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను అందిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. అన్నీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయా, సమస్యలు ఏమిటి అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి ప్రసంగించారు. చేనేత కార్మికులతో ప్రత్యేకంగా మమేకమై, వారి వృత్తి నైపుణ్యాలను మంత్రి పరిశీలించారు. సుపరిపాలనలో తొలి ఏడాది పూర్తి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రతి ఇంట్లోనూ తమ ప్రభుత్వం తొలి ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలను, ఆ కుటుంబ సభ్యులు పొందిన లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్య దక్షత, అపార అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒక్కొకటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతుందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజల ఆస్తులు కాజేసే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను అధికారంలోకి రాగానే రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించామని, గత ముఖ్యమంత్రి ఫోటోలు తొలగించి ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలను అందించామన్నారు. అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించి పేదల ఆకలిని తీరుస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో 68 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పెంచి అందిస్తున్నామని, ఉచితంగా దీపం గ్యాస్ కనెక్షన్లు అందిస్తున్నామని, ఇచ్చిన హామీ మేరకు రికార్డు స్థాయిలో తల్లికి వందనం నిధులను తల్లుల ఖాతాలకు జమచేశామని ఆయన వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 27124 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలకు 13వేల రూపాయల చొప్పున మొత్తం 35కోట్ల26లక్షల 12వేల రూపాయలు జమచేశామన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం హామీలు అమలు చేస్తామన్నారు. ఆడబిడ్డ నిధి పథకాన్ని కూడా అమలు చేసేందుకు సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమ కార్యక్రమాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలు అమలుచేస్తూ అభివృద్ధి సాధిస్తూ ఏడాది సుపరిపాలన ప్రజలకు అందిస్తూ తొలి అడుగు వేసామని రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రా రెడ్డి, స్థానిక తహసీల్దారు పి.పద్మజాకుమారి, కమీషనర్ గంగా ప్రసాద్, సిడిపివో సునీలత, మెప్మా సివో మాధవి, కౌన్సిలర్లు మాదాల శ్రీనివాసులునాయుడు, సూరా భాస్కర్ రెడ్డి, పొడమేకల పెంచలయ్య యాదవ్, మహబూబ్ బాషా, గంధళ్ళ వేణు, కొపోలు రమాదేవి, మొలబంటి రాజశేఖర్, గౌస్ బాషా, తెలుగుదేశం నాయకులు పులిమి శైలజా రెడ్డి, దావా పెంచల్ రావు, కాటంరెడ్డి రవీంద్రా రెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తోడేటి వెంకటయ్య, చంద్రా వెంకటసుబ్బానాయుడు, కొనం తిరుపతి, పల్లవోలు జయాకర్, డాక్టర్ తుమటి శశిధర్ రెడ్డి, హయత్ బాషా, అంబటి నాగేశ్వర్ రావు, దాసరి మధుసూదన్ రావు, కాపా వెంకటసుబ్బయ్య, నాగులూరు చిన్నబ్బయ్య, షేక్ రేష్మా, రబ్బాని, దొర్నాదుల సురేషుబాబు, తోట సుబ్బారావు, చిట్టమూరు వెంకటేశ్వర్లు రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రొట్టెల పండుగను ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు కృషి చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పండుగగా గుర్తింపు తెచ్చుకున్న బారా షహీద్ రొట్టెల పండుగను ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది కృషి చేయాలని కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. బారా షహీద్ దర్గాలో జరుగుతున్న రొట్టెల పండుగ ఏర్పాట్లను వివిధ విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణంలో షామియానాలు, కమాండ్ కంట్రోల్ విభాగం, ఉచిత వైద్య శిబిరాలు, ఎన్టీఆర్ సుజల తాగునీటి కేంద్రాలు, వీఐపీ రిసెప్షన్ కేంద్రాలను కమిషనర్ తనిఖీ చేశారు. వీవీఐపీలు రొట్టెల పండగకు విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి వారికి కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ, బయో టాయిలెట్ల ఏర్పాటు, పార్కింగ్, బారికేడ్ల నిర్మాణం, జోన్ల వారిగా హెల్ప్ డెస్కుల ఏర్పాటు, స్వర్ణాల చెరువు తీరం వెంబడి భద్రతా చర్యలను కమిషనర్ పరిశీలించారు. రొట్టెల పండుగకు రానున్న భక్తులను దృష్టిలో ఉంచుకుని నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పండుగ జరిగే అన్ని రోజులలో దర్గా ప్రాంగణంలో అన్ని వసతులు ఏర్పాటు చేసి పర్యవేక్షించనున్నామని తెలిపారు. అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ, నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో రొట్టెల పండుగను ఘనంగా నిర్వహించేందుకు కృషి చేయనున్నామని కమిషనర్ వెల్లడించారు. పండుగకు విచ్చేసే భక్తులంతా క్రమశిక్షణగా రొట్టెలు మార్చుకునేలా, దర్గాలో మొక్కులు చెల్లించుకునేలా పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి నిధుల మంజూరు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని దిలావర్ భావి వీధి, షబ్బీర్ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.7లక్షల ఎంపీ నిధులు మంజూరు చేసినట్లు మండల టీడీపీ కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. ఈనెల 3న ఉదయగిరి పట్టణంలోని దిలావర్ భావి వీధిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారన్నారు. ఇంటింటా కరపత్రాల పంపిణీలో భాగంగా షబ్బీర్ కాలనీ, దిలావర్బయ్యవీధి ప్రాంత వాసులు దీర్ఘకాలికంగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని వారు దృష్టికి తీసుకొచ్చారన్నారు. స్పందించిన ఎంపీ వెంటనే జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన రూ.7లక్షల నిధులను ఎంపీ ల్యాండ్స్ నుంచి విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో నాలుగు వారాల్లో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎంపీ సూచించారన్నారు.

## సీబీఎస్ఈ స్కూల్లో ఘనంగా వన మహోత్సవం



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని వావిలేటుపాడు నందు గల నారాయణస్ రత్నం సి బి ఎస్ ఈ పాఠశాలలో శనివారం వన మహొత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్య హాజరయ్యారు. విద్యార్థులకు మొక్కల పెంపకం వాటి విశిష్టతను వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచడమే కాకుండా వాటిని క్రమం తప్పకుండా పరిరక్షించాలని సూచించారు. పర్యావరణం సమతుల్యత దెబ్బతినకుండా మొక్కలను పెంచాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం సేవ్ ట్రీస్ సేవ్ ఎన్విరాన్మెంట్ అంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్కూల్ ఆవరణలో విద్యార్థులతో మొక్కలు నాటించి వాటిని పరిరక్షించే విధానాన్ని తెలియజేశారు. ఒక్కో విద్యార్థికి ఒక్కో మొక్కను అప్పజెప్పి వాటిని పరిరక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వారాహి నవరాత్రి ఉత్సవాలు ముగింపు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం పోస్ట్ ఆఫీస్ వీధి ప్రసన్న రెడ్డి నగర్ పాతూరు నందు గత 9 రోజులుగా జరుగుచున్నటువంటి వారాహి నవరాత్రి ఉత్సవములు ఘనంగా ముగిశాయని దేవస్థాన చైర్మన్ కరకల మాలకొండ రెడ్డి తెలియజేశారు. వారాహి మాత ప్రాముఖ్యతను గురించి దేవస్థాన ప్రధాన అర్చకులు అభిషేక్ శర్మ చక్కగా వివరించారు. ఈ వారాహిమాతను నవరాత్రుల్లో పూజించడం వలన భూ సమస్యలు, అ వివాహితులకు వివాహములు జరుగునని అందుకు నిదర్శనమే గత సంవత్సరం, నవరాత్రులలో అమ్మవారిని వేడుకున్న ప్రతి ఒక్క పెళ్లి కానీ అమ్మాయికి పెళ్లిళ్లు జరిగాయని వారు సతీసమేతంగా వచ్చి ఇక్కడికి ఈరోజు ఈ పూజలో పాల్గొన్న జరిగిందని వివరించారు. గత తొమ్మిది రోజుల నుంచి ప్రదోషకాలమునందు అమ్మవారికి విశేషంగా అభిషేకాలు అర్చనలు విశేష హారతులతో ఘనంగా జరిగాయని వివరించెను. చివరి రోజు అభిషేకం, హొమం పూర్ణాహుతితో ముగిసిందని దేవస్థాన కమిటీ సభ్యులు అయినటువంటి చేబ్రోలు వసంతరావు, కొంకల శ్రీనివాసుల రెడ్డి, కొండా సుధీర్, వినయ్ రెడ్డి, వెలుగోటి కృష్ణ తెలియజేశారు.

## సోమవారం మండల సర్వసభ్య సమావేశం



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 7వ తేదీన జరగనుంది. ఈ మేరకు ఎంపీడీవో రవీంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 7వ తేదీ మధ్యాహ్నం గంటల 02:00 గంటలకు మండల సాధారణ సమావేశం జరుగుతుందన్నారు. మండలంలో ఎదుర్కొంటున్న సమస్యలు నూతనంగా చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

# దశాబ్దాల కల నెరవేర్చిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

- దశాబ్దాల కల నెరవేర్చిన కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి
- 238 ఎకరాల భూమి పట్టాలను 238 కుటుంబాలకు అందజేత
- మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని తెలిపిన ఎమ్మెల్యే
- పలు గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగులో ఎమ్మెల్యే కావ్య



**దగదర్తి, మేజర్‌న్యూస్ :** మూడు దశాబ్దాలుగా ప్రజలకు అందని ద్రాక్షాలా ఉన్న భూ పంపిణీకి కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శ్రీకారం చుట్టి దగదర్తి మండలం వెలుపోడు గ్రామ ప్రజల కలను నెరవేర్చారు. శనివారం వెలుపోడులో జరిగిన భూ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని భూమి పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. 238 ఎకరాల భూమిని 238 కుటుంబాలకు అందజేసి శెభాష్ అని అనిపించుకున్నారు. ఎన్నికలకు ముందు వెలుపోడు గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చి ఎమ్మెల్యే మాట నిలుపుకున్నారు. ముందుగా దగదర్తి మండలం వెలుపోడు, తురిమర్ల గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. డోర్ టు డోర్ తిరిగి ప్రజల అవసరాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు ఆయా గ్రామాలు ప్రజలు పూల వర్షం కురిపిస్తూ మేల తాళాలతో భారీగా బాణాసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మాటల ప్రభుత్వమని మా ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని చెప్పేందుకే ఈ భూపంపిణీ కార్యక్రమమే నిదర్శనం అన్నారు. రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి గత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మోసం చేస్తే, మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపదను సృష్టించుకుంటూ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం అమ్మ ఒడి ఒక్కరికి ఇస్తే మన ప్రభుత్వంలో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం క్రింద రూ.13 వేలు ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ ఇచ్చామన్నారు. ఆగస్టు నెలలోనే మహిళలకు ఉచిత బస్సు పథకం కూడా అమలు చేయబోతున్నారన్నారు. కావలి నియోజకవర్గ ఎన్నికల చరిత్రలో ఎన్నడు లేని మెజార్టీని తనకు ఇచ్చినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.. మీరు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా కావలిని కాపు కాసుకుంటానని తెలిపారు. తాను నిరుపేద రైతు కుటుంబంలో జన్మించానని రైతులు, సామాన్య ప్రజలు పడే కష్టం తెలుసన్నారు. రైతులకు, పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఏ కష్టం కలగకుండా కన్నుని కనుపాప ఎలా కాపాడుతుందో అలాగే కావలి ప్రజలను కాపు కాసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి, దగదర్తి మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు, జలదంకి శ్రీహరి నాయుడు, రవి రెడ్డి, ఎంపిపి తాళ్లూరి ప్రసాద్ నాయుడు, స్థానిక సర్పంచ్, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీడీవోలు ప్రోటోకాల్ తప్పక పాటించాలి : జడ్పీ చైర్ పర్సన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ నందు శనివారం జరిగిన జిల్లా స్థాయిలో 'పంచాయతీ పురోగతి సూచిక' రోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. భారతదేశంతో సహా ప్రపంచ దేశాలు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ప్రస్తుత, భవిష్యత్ తరాల శ్రేయస్సు కొరకు 17 సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు రూపొందించుకొని 2030 సంవత్సరం నాటికి వాటిని సాధించాలని నిర్దేశించుకొన్నారు. ఈ లక్ష్యాల సాధనకు భారత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో 9 థీమ్స్‌తో కూడిన పటిష్టమైన ఒక వ్యూహాన్ని రూపొందించిందని తెలిపారు. పేదరికం లేని, మెరుగైన జీవనోపాధి గ్రామం, ఆరోగ్యవంతమైన గ్రామం, బాలల స్నేహ పూర్వక గ్రామం, సమృద్ధిగా నీరు, పారిశుద్య వనరులు కల్గిన గ్రామం, పరిశుభ్రమైన హరిత గ్రామం, స్వయం సమృద్ధిగల మౌళిక సదుపాయాలు కల్గిన గ్రామం, సామాజికంగా సురక్షితమైన గ్రామం, సుపరిపాలన కలిగిన గ్రామం, మహిళా స్నేహపూర్వక గ్రామం, గ్రామాల అభివృద్ధి కొరకు ప్రతి ఏటా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకొను సమయంలో గ్రామ పంచాయతీలు ఈ 9 థీమ్స్‌లో ఏదొక ఒక థీమ్స్‌ను ఎంపిక చేసుకొని దాని సాధనకు సంకల్పం తీసుకున్నారు అన్నారు. ప్రస్తుతం ఈ శిక్షణ గ్రామ పంచాయతీలు ఎంపిక చేసుకున్న థీమ్స్‌లకు సంబంధించిన అన్ని సూచికలలో మెరుగైన గ్రేడ్ అంటే 'ఎ' గ్రేడ్ సాధనకు తీసుకొనవలసిన చర్యల గురించి ఉద్దేశించబడింది. కావున సంబంధిత అధికారులందరు శిక్షణలో పూర్తిగా భాగస్వాములై అన్ని అంశాలలో అవగాహన పెంపొందించుకొని గ్రామాల సంపూర్ణాభివృద్ధికి, పేద బడుగు బలహీన వర్గాల, మహిళా సాధికరతకు కృషి చేస్తారని అశిస్తున్నాను అని అన్నారు. అదేవిధంగా, అందరు ఎంపీడీఓలు మండల సాధారణ నిధులు, 15 ఆర్థిక సంఘ నిధులను సక్రమంగా వినియోగించాలని, గ్రామాలలో అవసరమైన పనులను చేపట్టి అందరు ప్రజాప్రతినిధులతో సమన్వయపరుచుకొని సంక్షేమ, మౌళిక వసతులపై, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అందరు ఎంపీడీఓలు మీరు మీ మండల పరిషత్ సర్వసభ్య సమావేశముల నోటీసు జారీ చేయున్నప్పుడు ప్రోటోకాల్ తప్పక పాటించాలని అన్నారు. శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు, అలాగే అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు అహ్వాన పత్రికలు జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మకు జడ్పీటీసీలకు అందరు ప్రజా ప్రతినిధులను తప్పక ఆహ్వానించాలని సూచించారు. ఈ విషయమై, జిల్లాలోని అందరు ఎంపీడీఓలకు లిఖిత పూర్వకమైన సూచనలు సిఇవో ఇప్పటికే పలు మార్లు జారీచేసియున్నారని తెలిపారు. ఇకపై ఇలాంటి తప్పులు పునరావృతం అయిన యడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో మోహన్ రావు, స్టేట్ అబ్జర్వర్, పిడి హౌసింగ్ వేణు గోపాల్, జిల్లా స్థాయి లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఏవోలు, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు, ఇతర అనుబంధ సిబ్బంది పాల్గొన్నారు.

## దర్గా ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలించిన టీపీఓ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రొట్టెల పండుగ సందర్భంగా ముందుగా బారాషాహీద్ దర్గా ప్రాంగణంలో టౌన్ ప్లానింగ్ అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి సతీష్ కుమార్, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి దర్గా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుకాణాలను పరిశీలించారు. అక్కడ ఆక్రమాలు లేకుండా షాపుల వారికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. భక్తులకు అసౌకర్యం లేకుండా దుకాణాలు ఉండాలని వారికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కార్యదర్శులు, టౌన్ సిబ్బంది ఉన్నారు.



## అంగన్వాడీలకు స్టవ్‌లు పంపిణీ : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇండక్షన్ స్టవ్ లను పంపిణీ చేశారు. ఆత్మకూరు ఐసీడీఎస్ సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని వీవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి ఆనం చేతులమీదుగా స్టవ్‌లను పంపిణీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో సౌకర్యవంతంగా ఉండాలన్న లక్ష్యంగా ప్రభుత్వం ఈ స్టవ్‌లను సమాకూర్చింది. వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అన్నీ సౌకర్యాలు కల్పిస్తుందని రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలకు స్టవ్‌లు పంపిణీ చేసామని, ఆత్మకూరు మండలంలోని అన్నీ కేంద్రాలకు పంపిణి చేస్తామని సీడీపీఓ సునీలత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.పద్మజాకుమారి, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, తెలుగుదేశం నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, పులిమి శైలజారెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, సుంకర పెంచల చౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, తోడేటి వెంకటయ్య, కౌన్సిలర్లు, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు శ్రీదేవి, రమాదేవి, కస్తూరి,, పద్మావతి, నాయకులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అత్యంత విశిష్టమైన తొలి ఏకాదశి



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** హిందూ మతంలో తొలి ఏకాదశి ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. విశ్వ సృష్టికర్త అయిన శ్రీ మహా విష్ణువు క్షీరసాగరంలో నాలుగు నెలలు యోగ నిద్రలోకి వెళ్ళే పవిత్ర దినం. పంచాంగం ప్రకారం ఈ ఏడాది తొలి ఏకాదశి జూలై 6, 2025, ఆదివారం వచ్చింది. ఈ ఉపవాసం విష్ణువుకు అంకితం చేయబడింది. కనుక సాత్విక ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. తొలి ఏకాదశి రోజున తెల్లవారుజామున నిద్రలేచి స్నానం చేసి శుభ్రమైన బట్టలు ధరించిన తరువాత విష్ణువు విగ్రహాన్ని ప్రతిష్టించి ఆయనను పూజిస్తారు. విష్ణు సహస్రనామ పారాయణం చేసి ఓం నమో భగవతే వాసుదేవాయ అనే మంత్రాన్ని జపించి స్వామి వారికి పండ్లు, పువ్వులు, పంచామృతాన్ని అందిస్థారు. దేవాలయ దర్శనం చేయడం, బ్రాహ్మణులకు, పేదలకు దానం చేయడం వంటి పుణ్యకార్యాలు చేస్తారు. ఏకాదశి ఉపవాసం ఉండి సాత్విక ఆహారం తీసుకుని ఏకాదశి రోజున సానుకూల ఆలోచనలను మనస్సులో ఉంచుకుని ఆధ్యాత్మిక పనిలో నిమగ్నమై ఉండలి.తొలి ఏకాదశి ప్రాముఖ్యత ఏమిటంటే తొలి ఏకాదశి ని దేవశయన ఏకాదశి, పద్మ ఏకాదశి అని కూడా పిలుస్తారు. ఈరోజున, విష్ణువు క్షీర సాగరంలో యోగ నిద్రలోకి ప్రవేశిస్తాడు. కార్తీక మాసంలోని శుక్ల ఏకాదశి (ప్రబోధిని ఏకాదశి) వరకు యోగ నిద్రలో ఉంటాడు. ఈ కాలాన్ని చాతుర్మాసం అంటారు. ఈ సమయం ఆధ్యాత్మిక సాధన, నిగ్రహం సమయం. కాలంలో వివాహం, గృహప్రవేశం వంటి శుభ కార్యాలు నిషిద్ధంగా భావిస్తారు.

## గంగిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం మద్దూరపాడు ఒకటో వార్డు చెందిన తెలుగుదేశం పార్టీ సభ్యు సభ్యులు ఎన్.గంగిరెడ్డి ప్రమాదం కారణంగా గాయపడ్డారు. ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలుసుకొని శనివారం వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య స్థానిక వార్డు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నిరుపయోగంగా చెత్త సంపద తయారీ కేంద్రాలు

## పట్టించుకోని అధికారులు.. ఉపయోగంలోకి తేవాలంటున్న ప్రజలు





**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పల్లెలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపట్టాయి. స్వచ్ఛాంధ్ర మిషన్ కింద గ్రామ పంచాయతీల్లోని ఇళ్ల నుంచి తడి, పొడి చెత్తను సేకరించాలని సంకల్పించారు. ఆపై దాన్ని సేంద్రియ ఎరువుగా తయారు చేసి, రైతులకు విక్రయించి సంపద సృష్టించాలని నిర్ణయించారు. ఈమేరకు లక్షలు నిధులు వెచ్చించి చెత్త సంపద తయారీ కేంద్రాలు నిర్మించారు. పంచాయతీలు ఆదాయ వనరులు పెంచుకోవడంతోపాటు అభివృద్ధి పనులు చేపట్టటానికి వీలవుతుందని వీటిని నిర్మించారు. అప్పట్లో కొన్ని కేంద్రాల్లో వర్మి కంపోస్టు (సేంద్రియ) ఎరువు తయారీ విధానాన్ని ప్రారంభించారు. తయారు చేసిన ఎరువును విక్రయించి వచ్చిన ఆదాయంతో అభివృద్ధి పనులు సైతం కొన్ని పంచాయతీల్లో చేపట్టారు. కానీ ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన చెత్తసంపద తయారీ కేంద్రాల్లో ఒక్క కేంద్రం నుంచి ఎరువు తయారు చేసిన దాఖలాలు లేవు. అలాగే గృహాల నుంచి రోజువారీ విడుదలయ్యే చెత్తను ఆ కేంద్రాలకు తరలించేందుకు ప్రభుత్వం పంచాయతీలకు రిక్షాలను అందజేసింది. చెత్తను వేసేందుకు ప్రతి ఇంటికి రెండుచొప్పున డబ్బాలు పంపిణీ చేసింది. గతంలో చెత్తను సేకరించిన చెత్త ఎక్కడ వేయాలో తెలియక రోడ్ల వెంబడే పడవేసి వెళుతున్నారు. అన్ని గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు వినియోగంలోకి తీసుకురాకపోవటంతో ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్తను, వ్యర్థపదార్థాలను పడవేస్తుండటంతో గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొంది. ప్రభుత్వ నిధులతో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలు వృథాగా పడిఉండటంతో అధికారుల తీరును ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు మాత్రం వీటిని వినియోగంలోకి తీసుకురావాలంటే ఖర్చుతో కూడుకున్న పని అని చేతులెత్తేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి అలంకారప్రాయంగా ఉన్న చెత్తసంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకరావాలని, గ్రామాల్లో అపరిశుభ్రతలేకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బదిలీపై వెళ్లి ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం గుంపర్లపాడుజిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ, ఇటీవల బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్య, ఉపాధ్యాయులు సిహెచ్ మోహన్ రెడ్డి, భాస్కర్ రావు, మురళీకృష్ణ, ఇస్మాయిల్, అంకయ్య, సూర్యనారాయణలను పాఠశాల ప్రస్తుత ప్రధాన ఉపాధ్యాయులు నరసింహారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శివకుమార్, విజయకుమార్, మోసెస్, రమణయ్య, శశివర్ధన్ బాబు, వాసు, జిలాని భాష, శ్రీనివాసులు, కృష్ణ, ఖాదర్ బాషా, ఖాజా మోహిద్దీన్, బోధనేతర సిబ్బంది కాన్షీరామ్, శ్రీనాథ్‌బాబు, నారాయణమ్మ మరియు విద్యార్థుల కోలాట నృత్యాలతో పాఠశాల ఆవరణలో ఘన సన్మానాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా కొత్తగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు కూడా స్వాగత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయినటువంటి నరసింహారావు రావు బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్య ను ఉద్దేశించి మాట్లాడుతూ పని చేసిన తక్కువ కాలంలోనే పాఠశాలకు, గ్రామానికి ఎంతో మేలు చేసే విధంగా పాఠశాల ఆవరణలో సుమారు 400 వేప, మద్ది, కానుగ, తురాయి మొక్కలను నాటి వాటిని పెంచడం జరిగింది. ఇది ఈ గ్రామానికి ప్రకృతి వనంగా విరజిల్లుతుందని కొనియాడడం జరిగింది. అదేవిధంగా బదిలీపై వెళ్లిన ఇతర ఉపాధ్యాయుల సేవలను కూడా గుర్తు చేస్తూ సన్మానాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘాన్ని బలోపేతం చేయాలి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఇంజనీరింగ్ పదవీ విరమణ ఉద్యోగుల సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశంను శనివారం జిల్లా పరిషత్ ప్రాంగణంలో జిల్లా అధ్యక్షులు ఎన్. శ్రీనాథ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్య వర్గ అసోసియేట్ ప్రెసిడెంట్ రియాజఅహ్మద్ మాట్లాడుతూ.. ఈనెల 27వ తేది జరుగబోయే రాష్ట్ర స్థాయి సమావేశంనకు అందరు సభ్యులు తప్పక హాజరు అయ్యేలా సమాయత్తం కావాలని తెలిపారు. జిల్లా జనరల్ సెక్రటరీ కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఇందుకు జిల్లాలో గల సభ్యులతో డివిజన్ స్థాయిలో సమావేశములు నిర్వహించబోతున్నట్లు వివరించారు. పదవి విరమణ గావించిన ప్రతీ ఉద్యోగిని తప్పకుండ అసోసియేషన్‌లో చేర్పించి సభ్యత్వం తీసుకునేలా కార్యవర్గ సభ్యులు కృషి చేసి సంఘాన్ని బలోపేతము చేయాలని కోరారు. ఈసమావేశంలో డివిజన్ స్థాయి సమావేశంలు నిర్వహణను ఆమోదించుచూ తీర్మానం గావించారు. ఈ సమావేశం లోజిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనాథ్‌తోపాటు జిల్లా అడ్వైజర్ షోకత్ హుస్సేన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రియాజ్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ పి. పెంచలయ్య, జనరల్ సెక్రటరీ కేవీ కోటేశ్వర రావ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.దామోదరం, జిల్లా కోఆర్డినేటర్స్ ఎస్.శ్రీదేవి ఎస్.రాజ్యలక్ష్మి, వి.కొండయ్య, ప్రత్యేక అతిధులుగా టి.పరమేష్ లింగం, రవికుమార్ కోశాధికారి జి.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం బిఎల్ఓ లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి ఎస్ఎం హమీద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూతు లెవెల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని ఈనెల 5 నుండి 17వ తేదీ వరకు నిర్వహింపబడుతుందని తెలిపారు. అందులో భాగంగా శనివారం జరిగిన కార్యక్రమంలో ఈఆర్ఓ, ఏఈఆర్ఓ పర్యవేక్షణలో తనకు కేటాయించిన ఓటర్ల జాబితాను బిఎల్వోలు తప్పులను సరిదిద్ది నూతన జాబితాను సిద్ధం చేయవలసిందిగా తెలిపారు. ఉద్దేశపూర్వకంగా చేసిన తప్పిదాలను సహించేది లేదన్నారు బీఎల్వోలు ఓటర్ జాబితాను అధ్యయనం చేయాలన్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన లేదా మార్పు చేయబడిన, నకిలీ ఓట్లను తొలగించడం ఫారం సిక్స్ సెవెన్ ఎయిట్ దరఖాస్తులను స్వీకరించడం క్లెయిమ్, అభ్యంతరాలకు సంబంధించిన వెరిఫికేషన్ చేయడానికి ఫీల్డ్ సందర్శన తర్వాత ఒక నివేదికను సమర్పించాలన్నారు. ఓటర్ జాబితా నుండి పేరు తొలగింపు అభ్యంతరాలు స్వీకరింపబడిన ఓటర్లకు నోటీసులు జారీ చేయడం చేయాలన్నారు. నిర్దేశించిన ప్రదేశాలలో ముసాయిదా ఓటరు జాబితాను నోటీసులను ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓలు షేక్ సలీం వెంకటేశ్వర్లు మోహన్ సూపర్వైజర్లు బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కంచి దాతృత్వం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో నిత్యన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి శనివారం 8మంది మృతుల కుటుంబాలకు 10వేల రూపాయల వంతున సాయమందించారు. 1వ వార్డులోని పొట్లూరి జయమ్మ, వడ్డీ వెంకటేష్, 3వ వార్డు పరిధిలోని షేక్ కరిమున్నీసా, 9వ వార్డులోని ఇందూరు పెంచలమ్మ, 12వ వార్డు లోని చిన్నమ్మ, 23వ వార్డులోని, షేక్ ఖాసింసా, 15వ వార్డులోని చంద్రపాటి పెంచలయ్య, 23వ వార్డులోని షేక్ ఖాదర్ బాషాలు ఇటీవల కాలంలో మృతి చెందారు. ఈ కుటుంబాలను ప్రత్యక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర రెడ్డి ఒక్కొక్కరికి 10వేలు వంతున మొత్తం 80వేలు దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి ఆయా కుటుంబాలకు తా నెప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించాడు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎందరో పేదవారి ఆకలిని తీరుస్తూ అలాగే ఎస్టీ కాలనీ పాఠశాలలో పిల్లలకు యూనిఫామ్‌కి కుట్టు కూలికి అయ్యే ఖర్చును అందించి అలాగే ట్రాన్స్పోర్టేషన్ కూడా ఇవ్వడం. అదేకాకుండా మాకు 10వేలు దాతృత్వం చేసిన నిత్యన్నదాత శ్రీ కంచి పరమేశ్వర రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆత్మకూరు పేద ప్రజల కష్టాలు తీర్చడానికి నేనున్నాను అంటూ మీరు మాకు అండగా నిలుస్తున్నారు మీలాంటి గొప్ప వ్యక్తి ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆ దేవుని ఆశీస్సులు మీకు, మీ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు నిరంతర విద్యుత్ సరఫరా

- ఉచితంగా సోలార్ విద్యుత్ మీటర్ సర్వీసులు
- 30 రోజుల లోపు సబ్సిడీ నేరుగా బ్యాంకు ఖాతాలో జమ
- నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మన్నేపల్లి శ్రీధర్



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఏపీ రాష్ట్రప్రభుత్వ ఆదేశాలు, ఉన్నతాధికారుల మార్గదర్శకాలను శిరోధార్యంగా భావిస్తూ ఈనెల 6 (ఆదివారం) నుంచి ప్రారంభమై ఇదే నెల 10నాటితో ముగియనున్న పవిత్ర రొట్టెల పండుగకు విచ్చేసే లక్షలాది మంది భక్తుల సౌకర్యార్థం ఎక్కడా కూడా అంతరాయాలకు తావులేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు నెల్లూరు టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మన్నేపల్లి శ్రీధర్ తెలిపారు. శని వారం ఆయన మేజర్‌న్యూస్ మాట్లాడుతూ.. నిరంతర విద్యుత్ సరఫరాతో మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో 2500 కేవీ సామర్థ్యంతో చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు. 315కేవీ సామర్థ్యం కలిగిన 4 ట్రాన్స్‌ఫార్మర్లు, అదేవిధంగా 250కేవీ సామర్థ్యం కలిగిన ఒక ట్రాన్స్ ఫార్మర్, 160 కేవీ కెపాసిటీ కలిగిన 5 ట్రాన్స్ ఫార్మర్స్ తోపాటు 125 కేవీ సామర్థ్యం కలిగిన జనరేటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బందికి రోజుకు మూడు షిఫ్టు చొప్పున ఐదు రోజులపాటు ప్రత్యేక డ్యూటీలు వేయడం జరిగిందన్నారు. ఇదేక్రమంలో ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన పథకం ద్వారా ఏపీ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందుబాటులోకి తెచ్చిన ఎర(సోలార్) విద్యుత్ మీటర్ సర్వీసులకు ఎలాంటి రుసుము చెల్లించా ల్సిన అవసరం లేకుండా ఉచితంగా అందజేస్తు న్నట్లు ఆయన తెలిపారు. గృహ వినియోగదా రులకు మరింత సౌలభ్యకరమైన సౌర విద్యుత్ సేవలందించే లక్ష్యంతో మీటర్ సర్వీసును ఏర్పాటు చేసుకునేందుకు ఒక్కరూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా ఉచితంగానే ప్రభుత్వం అందజేస్తుందన్నారు. సోలార్ విద్యుత్ కొరకు వినియోగదారుడు వెబ్సైట్లో నమోదు చేసుకున్న తర్వాత వెండర్ ఎంపిక జాబితాలో ఎంతమంది ఉన్నారన్న సమాచారం మొత్తం వెబ్‌సైట్‌లో పొందుపరచి ఉంటుందని. ఎంపికైన వెండర్లు సోలార్ పలకల తోపాటు సామాగ్రి ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ మొత్తం ప్రక్రియ వెండర్, వినియోగదారులకు మాత్రమే సంబంధించినదని, ఇందులో విద్యుత్శాఖకు గానీ, సంస్థలో పనిచేసే అధికారులు, సిబ్బందికి ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కానీ ఎలాంటి సంబంధం ఉండదన్నారు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత సమాచారమంతా ఆయా ప్రాంతాల్లోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లాగిన్కు వెళుతుందని, ఆయనే స్వయంగా వచ్చి పరిశీలించడం జరుగుతుందన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు స్వయంగా వచ్చి తనిఖీ చేసిన తర్వాత సదరు వినియోగదారుడు ఇండియాలో తయారైన ప్యానెల్ వాడుతున్నా రా.. లేదా.. లైటనింగ్ ఎరస్టర్ (పిడుగులు పడినప్పుడు సోలార్ ప్యానెల్స్ దెబ్బతినకుండా) ఏర్పాటు చేసుకున్నారా.. లేదా.. 3 ఎర్త్ పైపులు బిగించారా.. లేదా.. అన్న విషయాలను నిర్ధారిం చిన మీదట రిపోర్ట్ ఇవ్వడం జరుగుతుందని, తదుపరి సోలార్ మీటర్ బిగించడం జరుగుతుందన్నారు. సోలార్ విద్యుత్ వినియోగదారుడు బ్యాంకు ద్వారా సబ్సిడీ ఋణాన్ని పొందేందుకు దరఖాస్తు చేసుకున్న30 రోజుల లోపు నగదును నేరుగా బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు.

# రహదారులకు మంచిరోజులు..

- రూపు రేఖలు మారిపోవడంతో..
- హైవేలను తలపిస్తున్న గ్రామీణ రోడ్లు
- శరవేగంగా వంతెనల పునరుద్ధరణ పనులు
- కూటమి ప్రభుత్వ చొరవపై ప్రజల హర్షం



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం లో అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్లుగా భావించి ముందడుగు వేస్తున్నకూటమి ప్రభుత్వ ప్రోత్సాహం, అధికార యంత్రాంగం చొరవ, కాంట్రాక్టర్ల ఉత్సాహం వెరసి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అధ్వాన్నస్థితిలో ఉన్న రహదారులకు మంచిరోజులు వచ్చాయనే చర్చలు సాగుతు న్నాయి. గత వైసీపీ పాలనలో రహదారుల అభి వృద్ధికి నిధుల కేటాయింపులు లేకపోవడంతో అధ్వాన్నస్థితిలో అస్తవ్యస్థంగా తయారై అటు వాహనదారులు, ఇటు పాదచారులకు తీవ్ర అసౌ కర్యాలను రుచిచూపించిన అనుభవాలు తెలిసి నవే. ఈక్రమంలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత తొలిప్రాధాన్యతగా పట్టణ, పల్లె ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్ల మరమ్మ త్తులు, పునరుద్ధరణ, వంతెనల (బ్రిడ్జిల) ఎత్తు పెంపుతో పునరుద్ధరణపై దృష్టిసారించింది. భవిష్యత్ కార్యాచరణ అమలులో భాగంగా జిల్లా లోని 722 గ్రామపంచాయితీల్లో ఒకే పర్యాయం గ్రామసభలను ఏర్పాటు చేసిన కూటమి ప్రభు త్వం దాదాపు రూ.150కోట్ల మేర ఉపాధి నిధు లు సాధించడంతో అభివృద్ధిలో నూతన ఒరవడికి నాంధిపలికింది. స్పష్టమైన ప్రభుత్వ మార్గదర్శ శాలతో ముందుకెళుతున్న పంచాయితీ రాజ్శాఖ అధికారులు ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత సిమెంట్‌రోడ్లు), తారురోడ్ల పునరు ద్ధరణ, పిల్లవంతెనలు నిర్మాణం, అవస రతను బట్టి పెద్దబ్రిడ్జిల ఎత్తు పెంపుతో పున రుద్ధరణ పనులు వేగవంతంగా చేయిస్తున్నారు. ఈ క్రమం లోనే ఇటీవల డిప్యూటీ సీఎం, పంచాయితీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జారీ చేసిన దిశ, నిర్దేశిత, మార్గదర్శకాలతో కూడిన ఆదేశా లను రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి స్వీక రించిన జిల్లా పంచాయితీరాజ్‌శాఖ అధికారులు ఉమ్మడి జిల్లాలోని నెల్లూరు సిటీ, రూరల్, కోవూరు, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి, సరెపలి, గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి తదితర 8 అసెంబ్లీ నియోజకవర్గాలో నెల్లూరు సిటీ మినహాయించి మిగిలిన ఏడు నియోజకవర్గాల్లో ఒక్కొక్కదానికి దాదాపు రూ.24.71చొప్పున నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశానుసారం అంచనాలు సిద్ధం చేసే పనిలో జిల్లా పంచాయితీ రాజ్ శాఖ అధికారులు బిజీబిజీగా ఉన్నారు. నాబార్డు ద్వారా జిల్లాకు దాదాపు రూ.40 కోట్లు విడుదలవుతాయని పంచాయితీ రాజ్శాఖ అధికా రులు భావించారు. అయితే కేంద్రప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో పంచాయితీరాజ్ అధికారులకు అందిన ఉత్తర్వులలో పొందుపరిచిన సమాచా రాన్ని బట్టి మేరకు పలుఅంశాలను పరిగణలోకి తీసుకొని రూ.15.29కోట్లు కేంద్రప్రభుత్వ స్థాయిలో అధికారులే తగ్గించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు త్వరలోనే విడుదల కానున్నాయని పంచాయితీ అధికారులు చెబుతున్నారు. ఈలోపు ఆయా మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన రహదారులను గుర్తించేందుకు డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు సమగ్రసర్వే ప్రారంభించనున్నట్లు సమాచారం.

# నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవాలకు ఎమ్మెల్యే రాక

**కావలి, మేజర్‌న్యూస్ :** జూన్ 14వ తేదీ నుండి నిర్వహిస్తున్న ప్రపంచ రక్తదాతల దినోత్సవాల ముగింపు సభ ఆదివారం నిర్వహిస్తున్నట్లు కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. వాయినందన ప్రెస్ రోడ్డులోని శ్రీనివాసం కల్యాణ వేదికలో జరిగే ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర కోశాధికారి పి.రామచంద్రరాజు, జిల్లా చైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి, ఐయంఏ, రోటరీ క్లబ్ ప్రతినిధులు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని, కావలి రెడ్ క్రాస్ అధ్యక్షులు, ఆర్డీఓ యం.సన్నీ వంశీకృష్ణ అధ్యక్షత వహిస్తారని రవిప్రకాష్ తెలిపారు. గత వారం రోజులుగా నిర్వహించిన సాంస్కృతిక పోటీల విజేతలకు బహుమతి ప్రధానం, ఉత్తమ రక్తదాతలు, రక్తదాన ప్రేరేపకులకు సత్కారంలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. పట్టణ ప్రజలు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు పాల్గొనాలని రవిప్రకాష్ విజ్ఞప్తి చేశారు.



# నేడు మంత్రి నారా లోకేష్ రాక

- అనిల్ గార్డెన్స్‌లో లోకేష్ బస ఏర్పాట్లు, కార్యకర్తలతో సమీక్ష
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో అంత ర్జాతీయ ప్రమాణాలతో సిద్ధమైన వీఆర్ హైస్కూల్ ప్రారంభోత్సవానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రానున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. ఈ క్రమంలో వీఆర్ హైస్కూల్లో విద్యాశాఖ మంత్రి రాకకు సంబంధించి ఏర్పాట్లను కూతురు షరణితో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. అధికారులతో సమీక్ష నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాక సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. పొరపాట్లు జరక్కుండా చూడాలని అధికారులకు సూచిం చారు. విద్యార్థులు, తల్లితండ్రులతో మంత్రి లోకేష్ ఇంటరాక్ట్ కానున్న నేపథ్యంలో స్కూల్ సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం అనీల్ గార్డెన్లో లోకేష్ బాబు బస ఏర్పాట్లు, కార్యకర్తల సమావేశం ఏర్పాట్లను మంత్రి నారాయణ పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, కార్పొరేషన్ కమిషనర్ నందన్ ,టౌన్ డీఎస్పీ సింధు ప్రియ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ,ప్రిన్సిపాల్ వెంకట్రావ్, ఎంఈఓ తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలుగా వల్లెపు రజిని

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం నెల్లూ రు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా వల్లెపు రజినిని నియమించారు. జాతీ య అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్ చేతుల మీదుగా నెల్లూరు బీవీనగర్లో శనివారం బీసీ సంక్షేమ సంఘం కార్యాల యంలో ఈ మేరకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెరుమాళ్ళ పద్మజ యాదవ్ మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో బీసీ మహి ళా సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని అందులో భాగంగా వల్లెపు రజనిని జిల్లా అధ్యక్షురాలుగా నియమించా మన్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వల్లెపు రజిని మాట్లాడుతూ.. తన శక్తి వంచన లేకుండా నెల్లూరు జిల్లాలో బీసీ మహిళా విభాగాన్ని బొల్లాపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. బీసీ నేత అన్నంగి రమణయ్య మాట్లాడుతూ.. బీసీ సంఘ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు నక్క దినేష్ యాదవ్, ఆర్.శ్రీకాంత్, ఎస్సీ సెల్ నేత శ్రీనివాసులు, శైలజ యాదవ్, మొగరాల సురేష్, కనుపర్తి గంగాధర్, గుండాల సురేంద్ర యాదవ్, మౌనిక, బుజ్జమ్మ, బండి మయూరి శ్యామ్‌లు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఐదో మహాసభలో సిఐటీయు కావలి కార్యాలయంలో కే.సుభాషిణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్. రెహానా బేగం మాట్లాడుతూ.. అంగన్వాడీలకు చాలా సమస్యలు ఉన్నాయని వేతనం తక్కువ పని భారం ఎక్కువగా ఉందని యాపుల ద్వారా పనిచేయటం చాలా కష్టంగా ఉందని కనీస వేతనాలు అమలు గాని సంక్షేమ పథకాలు ఇవ్వడం గాని ప్రభుత్వం చేయటం లేదని ప్రభుత్వ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ఉన్నందున సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని ఇది చాలా అన్యాయం అని గౌరవ వేతనంతో పనిచేస్తున్న అంగన్వాడీలకు వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కనీస వేతనం ఇవ్వాలని అంగన్వాడీల సమస్యలను అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం కాకుండా కాలయాపన చేస్తూ ఉన్నదని ఈ పరిష్కారం కొరకు పోరాటాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈనెల తొమ్మిదవ తేదీన జరుగు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు పసుపులేటి పెంచలయ్య, రఘురావమ్మ, విజయలత, జ్యోతిలక్ష్మి, ధనలక్ష్మి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా పి.పెంచలయ్య సిఐటీయునుండి అధ్యక్షురాలిగా ఏ.జయంతి కుమారి ఉపాధ్యక్షులుగా రఘురావమ్మ కే.సుభాషిని హెల్పర్ లక్ష్మి ఎం.ప్రభావతిలు, ప్రధాన కార్యదర్శి కే.రుక్మిణి కార్యదర్శి కే.విజయలత సంయుక్త కార్యదర్శి టీ.కళావతి ఎస్.ధనలక్ష్మి హెల్పర్ మణి రాజేశ్వరి హెల్పరు కోశాధికారిగా కే జ్యోతిలక్ష్మి, తోపాటు మొత్తం కమిటీ సభ్యులు 19 మందిగా ఎన్నుకోవడం జరిగింది.

# నేటి నుండి బారాషహీద్ దర్గా రొట్టెల పండుగ

- ఇతర రాష్ట్రాల నుండి బారీగా తరలివస్తున్న భక్తులు
- అన్ని ఏర్పాట్లు చేసిన కార్పొరేషన్ అధికారులు
- పటిష్ట భద్రతా ఏర్పాటు చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం
- అందుబాటులో వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు దర్గామిట్ట లోని బారాషహీద్ దర్గాలో ఆదివారం నుండి రొట్టెల పండుగ మొదలై ఐదు రోజులు ఘనంగా నిర్వహించనున్నారు. రొట్టెల పండుగకు ఒక రోజు ముందే బారీగా తరలివచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు. జూలై 6వ తేదీన రాత్రి సందల్ మాలి, జూలై 7వ తేదీన రాత్రి గంధ మహోత్సవం, జూలై 8వ తేదీన రాత్రి రొట్టెల పండుగ, జూలై 9వ తేదీన తహలీల్ ఫాతెహా, జూలై 10వ తేదీన ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. మొహరం పర్వదినాల్లో హిందూ ముస్లిములు కలిసి నెల్లూరు చెరువు బారా షహీద్ దర్గా వద్ద వివిధ కోర్కెలు కోరుతూ, నెరవేరిన కోర్కెల కోసం మొక్కులు తీర్చుకుంటూ రొట్టెలు ఇస్తూ పుచ్చుకుంటూ జరుపుకునే ఈ పండుగను రొట్టెల పండుగ అంటారు. ఈ రొట్టెల పండుగలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటారు. గతంలో మూడు రోజుల పాటు జరిగే రొట్టెల పండుగ క్రమేనా భక్తులు అధికంగా వస్తుండడంతో వారి సౌకర్యార్థం ఐదు రోజుల జరుపుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. రొట్టెల పండుగలో పాల్గొనేందుకు దేశ నలుమూలల నుంచి వేలాది భక్తులు పాల్గొంటారు. ఆర్కాటు నవాబు కోరిక నెరవేరడంతో మరుసటి ఏడాది దర్గాకు వచ్చి కృతజ్ఞత తెలియజేస్తూ, స్వర్ణల చెరువులో రొట్టె విడిచినట్లు ఒక కథనం. ఆ సంఘటనానంతరమే రొట్టెలపండుగ మొదలైందని పెద్దలు చెపుతుంటారు. ఈ రొట్టెల పండుగ 1930లలో మొదలై క్రమం తప్పకుండా జరుగుతూ ఉందని పూర్వీకులు తెలుపుతున్నారు. భక్తులు ఇంటిలో తయారు చేసుకొచ్చిన చపాతీలు (రొట్టెలు) చెరువులోని నీళ్లలో దిగి తలపై ముసుగు వేసుకొని మార్చిడి చేసుకుంటూ ఉంటారు. ఆరోగ్యం గురించి మొక్కు కొంటే ఫలితం కనిపిస్తే మరుసటి ఏడాది ఆరోగ్య రొట్టెకావాల్సిన వారికి పంచి మొక్కు చెల్లిస్తారు. ఇలాగే విద్యా రొట్టె, పెళ్లి రొట్టె, సౌభాగ్య రొట్టె, సంతాన రొట్టె, అభివృద్ధి రొట్టె, ఇలా ఎన్నోరకాల రొట్టెలు ఇచ్చి పుచ్చుకుంటారు. వివిధ కోర్కెలకు సంబంధించి స్వీకరించుకున్న రొట్టెలకు బదులుగా తిరిగి మరుసటి సంవత్సరం ఒకటికి రెండు రొట్టెల చొప్పున ఈ స్వర్ణాల చెరువు వద్ద భక్తులకు పంచుతారు. మిగిలిన వాటిని ఈ చెరువులో వదిలేస్తారు. ఫలానా కోర్కెకు సంబంధించిన రొట్టె అని సులభంగా గుర్తించేందుకు నెల్లూరు కార్పొరేషన్ అధికార్లు బ్యానర్లు ఏర్పాటు చేసారు. మత సామరస్యానికి ప్రతీకగా జరిగే ఈ రొట్టెల పండుగలో రొట్టెలు మార్పిడి చేసుకొన్నభక్తులు జిల్లాలోని కసుమూరు, అనుమసముద్రం పేటలలోని దర్గాలను కూడా సందర్శిస్తారు. రొట్టెల పండుగ జరిగే సమయంలోనే బారా షహీద్ దర్గాలో గంధ మహోత్సవం జరుగుతుంది.

# సుపరిపాలన వైపు రాష్ట్రం పరుగులు : మ్మెల్యే కాకర్ల

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో సైతం అభివృద్ధికి సంక్షేమాన్ని జోడించి సుపరిపాలన అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వింజమూరు పట్టణంలోని పాత బస్టాండ్, వైశ్య బజార్ నందు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. గడపగడపకు వెళ్లి సుపరి పాలనలో తొలిఅడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆ ప్రాంతానికి సంబంధించిన బూతు కన్వీనర్లు ఓటర్ ఐడిని నమోదు చేసుకున్నారు. పట్టణవాసులు అపూర్వ స్వాగతం పలికి మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం మీరు ప్రజా సేవకులు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని, ఖజానా ఖాళీ చేసి లక్షల కోట్ల రూపాయలు అప్పును మిగిల్చి వెళ్లిందన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌ను అందజేయకపోవడంతో అనేక రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలు నిలిచిపోయాయన్నారు. అయితే అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నేతృత్వంలో గత సంవత్సర కాలంగా ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి కృషి చేశారన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థల నిధులను అక్కడే వ్యయం చేసేందుకు వీలుగా నిబంధనలను సవరించామన్నారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, మంచాల శ్రీనివాసులు నాయుడు, కోడూరు నాగిరెడ్డి, చల్లా శ్రీనివాస్ యాదవ్, పాములపాటి మాల్యాద్రి, దాట్ల రమేష్ రెడ్డి, పెంచల రెడ్డి, ఎస్ కె.మహబూబ్ బాషా, దాట్ల కృష్ణారెడ్డి, నారాయణ, గంగ పట్ల హజరత్, దుద్దుగుంట శ్రీనివాసులు, జనసేన మండల అధ్యక్షులు బందారు సత్యనారాయణ, క్లస్టర్, యూనిట్, ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకంలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధుల కేటాయింపు

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేస్తూ మరణించిన మేకల శివకుమార్ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా ఆయన కుమారుడు మేకల సుజిత్ కు పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధులను కేటాయిస్తూ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం కారుణ్య నియామకం పత్రాలను మేకల సుజిత్ కమిషనర్ నుంచి అందుకున్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు,ఆరోగ్యశాఖ సూపరింటెండెంట్ సులోచన పాల్గొన్నారు.




సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


## ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికను సోమవారం రద్దు చేస్తున్నట్లు కమిషనర్ వై.ఓ నందన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బారా షహీద్ రొట్టెల పండుగ నేపథ్యంలో నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులకు దర్గాలో ప్రత్యేక విధులు కేటాయించినందున ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించడం లేదని తెలిపారు. కావున నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజలు గమనించుకుని సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## పెరియాళ్వార్ల వర్ష తిరునక్షత్ర తిరుమంజనం





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేట శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ పెరియాళ్వార్ల వర్ష తిరునక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి, పెరియాళ్వార్లకు తిరుమంజనం జరిగింది. సాయంత్రం 4.30గంటలకు శ్రీ రంగనాథ స్వామి వారికి గరుడసేవ, శ్రీ పెరియాళ్వార్లకు గజవాహనసేవ అత్యంత వైభవముగా పేట ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా 'చుండూరు వారి వనంతోపు నిర్దిష్ట ధర్మాదాయం తరపున'. ఈ కార్యక్రమంకు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఆళ్ల శ్రీనివాస రెడ్డి, భక్తులు కార్యక్రమము నందు పాల్గొనడం జరిగినది అని ఆలయ అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం 8.30 గంటలకు శ్రీ రంగనాథ స్వామి వారికి 108 లీటర్ల పాలతో తిరుమంజనం, సాయంత్రం బంగారు గరుడ సేవ పేట ఉత్సవం జరుగును అని తెలిపారు.